

లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైనది

- జవహర్ లాల్ నెహ్రూ


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900




సంపుటి : 1 | సంచిక : 69 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (21-11-2021) | పేజీలు : 5

janaswaramNEWS | 9642067900


## కుటుంబ సభ్యులను కించపరచటం తగదు

### జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ లో చోటుచేసుకుంటున్న రాజకీయ వైపరీత్యాలు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. ఒకపక్క వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తుంటే ప్రజాప్రతినిధులు ఇవేమి పట్టనట్టు ఆమోదయోగ్యం కాని విమర్శలు, వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. తన భార్యను కించపరిచారని, ఆమె గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లే విధంగా మాట్లాడారని గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు కంట తడి పెట్టడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు సామాన్యులకు రాజకీయ వ్యవస్థపై ఏహ్యాభావం కలిగించే ప్రమాదం ఉందన్నారు. ఈ మధ్యకాలంలో సభలు, సమావేశాలు, చివరికి టి.వి. చర్చలలో కొన్నిసార్లు వాడుతున్న పదజాలం సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉంటోంది. ప్రతిపక్ష నేత కుటుంబసభ్యులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అత్యంత శోచనీయం. ఈ వ్యాఖ్యలు నిర్హేతుకంగా ఖండించదగినవి. సీఎం జగన్ రెడ్డి కుటుంబ సభ్యులను తక్కువచేసి కొందరు మాట్లాడినప్పుడు ఆనాడు కూడా ఆ వ్యాఖ్యలను ఇదే రీతిలో ఖండించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యంగా ఆడపడుచుల గురించి మాట్లాడాల్సి వచ్చినప్పుడు బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారు మరింత జాగ్రత్త వహించవలసి ఉంటుందని తెలియజేశారు. మహిళలను కించపరచడం, వారి గౌరవ ప్రతిష్ఠలకు హాని కలిగించడాన్ని జనసేన తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఇటువంటి దిగజారుడు రాజకీయాలను ప్రతి ఒక్కరు ఖండించ

మిగతా 2లో...

## పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

### - జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** విద్యాధరపురం బైపాస్ రోడ్డు, ఆర్టీసీ బస్ డిపో ఎదురుగా ఉన్న ఎం కన్వెన్షన్ హాల్లో 38, 39, 40, 41, 42, 43, 44., 45 డివిజన్ కమిటీలు ఏర్పాటు కోసం బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ హాజరై డివిజన్ నాయకులు ముఖ్య నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల కిరణ్, అజయ్ ఠాకూర్ వర్మ ,ఆర్. హరీష్, కార్పొరేటర్ గా పోటీ చేసిన అభ్యర్థులు షేక్ గాయాసుద్దిన్, బొమ్మ గోవింద లక్ష్మి, మల్లెపూలు విజయలక్ష్మి, కూరాకుల సురేష్,

మిగతా 2లో...


ఎయిడెడ్ విద్యా సంస్థలపై ఇచ్చిన జీఓ రద్దు చేయాలి 2లో

సక్రమమైన నోటిఫికేషన్ జారీ చేయాలి 3లో

జలదిగ్బంధంలో భువనగిరి పల్లి 4లో

కాఫీ వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి 5లో


## పెన్నా నది ముంపు గ్రామాలలో పర్యటించిన నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు మండలంలో పెన్నా నది వరద ముంపునకు గురైన అప్పారావు పాలెం గ్రామాన్ని స్థానిక జనసైనికులుతో కలిసి ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ సందర్శించారు. గ్రామంలో పూర్తిగా ముంపుకు గురైన తూర్పు హరిజనవాడలోని ప్రజల కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈరోజు సోమశిల రిజర్వాయర్ నుండి సుమారు 4 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం, సంగం ఆత్మకూరు, చేజర్ల మండలాల్లోని పెన్నా పరివాహక ప్రాంత గ్రామాలు ముంపునకు గురైయింది. కొన్ని గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా సోమశిల జలాశయం ముందుభాగంలో సుమారు 30 అడుగుల గోతులు ఏర్పడి, ప్రధాన కట్టడానికి పెను ప్రమాదంగా మారిన సంగతి అందరికీ తెలిసిందే. యుద్ధ ప్రాతిపదికన ఈ గోతులకు మరమ్మతులు చేపట్టి, పనులు పూర్తి చేయాల్సి ఉన్నా, ప్రభుత్వం పనులు చేపట్టకుండా ఉదాసీనంగా వ్యవహరించిన కారణంగా, నెల్లూరు నగరంతో సహా, పెన్నా పరివాహక ప్రాంతంలోని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వం వెంటనే నీటి ముంపునకు గురైన గ్రామస్తులను పునరావాస కేంద్రాలకు తరలించాలని, తక్షణ సాయంగా కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని, జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. అంతేకాకుండా పెన్నా నదీ పరివాహక వరద ముంపు

మిగతా 2లో...

## జనసేన పార్టీకి ఓటేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో నేడు ఆ పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తన నేతృత్వంలో పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా జనసేన పార్టీ తరఫున 27 మంది అభ్యర్థులు పలు వార్డుల్లో పోటీ చేశారన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా, భయ భ్రాంతులు పెట్టినా బెదరక నిస్వార్థంగా పార్టీ తరఫున పోటీ చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య విలువలు ఏమాత్రం నిలిచాయో ప్రతి ఒక్కరు గమనించారన్నారు. నామినేషన్ల పర్వం నుండి ఎన్నికల వరకు అధికార పార్టీ ఆగడాలకు, అక్రమాలకు అంతు అనేదే లేకుండా పోయిందన్నారు. ఎన్నికల రోజు సాయంత్రం అన్ని బూత్ లలో ఏజంట్లను బయటకు పంపి గంట పాటు రహస్యంగా బ్యాలెట్ పేపర్ల తారుమారు కూడా చేసారని ఆయన ఆరోపించారు. ఒక్కో డివిజన్ లో సుమారు 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఖర్చు పెట్టి, ఓటర్లకు డబ్బులు పంచి, డబ్బులకు లొంగని ఓటర్లకు వాలంటీర్లను పంపి పథకాలు కట్ చేస్తామని

మిగతా 2లో...

# రాక్షసత్వ పాలనను జనసైనికులు అంతమొందించేరా ? చతికిలపడేరా ??

**ఓటమితో నాంది.**

అది 2019 ఓట్ల లెక్కింపు రోజు, సూర్యుడు కళ్ళు తెరవకముందే టీవీలు చప్పుళ్ళు మొదలయ్యాయి. మధ్యాహ్నానికి రాష్ట్ర ప్రజలందరికి క్లారిటీ వచ్చేసింది. సాయంత్రానికి జనసైనుకులకి గుండెల్లో వణుకు మొదలై యింది.. పవన్ కళ్యాణ్ తాను పోటీ చేసిన రెండు స్థానాలలో ప్రత్యర్థుల కుట్రలకి పరాజయం పాలైయ్యాడు%ా% 175 స్థానాలలో ఒక్కటంటే ఒక్క సీట్లో గెలిచింది. ఈ భయంకరమైన భయాలు అన్ని చూడలేక జనసైనికులు తిన్నది గొంతులో దిగక, ఆవిరైన కంఠాలకి పవన్ కళ్యాణ్ ఓటమి తోడైంది%ా% రాత్రి అవ్వనేలేదు అప్పుడే "పవన్ కళ్యాణ్ పార్టీని అమ్మేయ్" " జనసైనికులు కాదు జనసన్నాసులు" అని హడావిడి. జన సైనికులకి పార్టీ మీద ఆందోళన మొదలైయింది%ా% కానీ వాళ్ళకి అర్థం కానిది పార్టీ పరిస్థితి కాదు.. వాళ్ళ ప్రాణాల పరిస్థితి ఏంటి? అని.. ఎందుకంటే ఆ రోజు గెలిచింది మానవుడు కాదు మృగం. అప్పుడు ఉదయించింది భానుడు కాదు, అధికారం కోసం కాపు కాస్తున్న కీచకుడు.. మరి అలాంటివాడ్ని గెలిపించింది ఎవరు?

**రావణుడి జైత్రయాత్ర...**

ఈ గెలుపుకి తోడు ఉన్నది ఆనాడు కురుక్షేత్రంలో అర్జునుడికి తోడున్న కృష్ణుడు అనుకుంటే పొరపాటే.. రావణుడికి తోడు ఉన్న కొడుకు ఇంద్రజిత్తులా, వాడికి కూడా పెద్ద అసుర సైన్యం తోడు ఉంది. వాళ్ళ మధ్యలో, అంటే పద్మవ్యూహంలో అభిమన్యుడిలా జనసైనికులు ఇరుకున పడ్డారు. స్వచ్ఛందంగా అభిమానించే నాయకుడి గురించే మాట్లాడలేరు. పార్టీ పేరు ఎత్తలేరు, పొరపాటున గొంతు ఎత్తితే అరెస్టు, ప్రశ్నిస్తే "పై" యాత్రకు తయారు. మరి బతికేది ఎలా? ఎలా? సరే, మరి పార్టీ సంగతేంటి? చేతిలో అధికారం లేదు, అన్ని చోట్లా ఓటమి. మరి పార్టీని నడిపించేది ఎలా? దశాబ్దాలు పాలించిన తల్లి కాంగ్రెస్ ఆంధ్రాలో భూ స్థాపితం, 18 సీట్లు వచ్చినదానికే దిక్కు లేదు, 23 సంపాదించినా పార్టీ పరిస్థితే అగమ్యగోచరం.. ఒక్క సీట్ లేని పార్టీ సంగతేంటి? మళ్ళీ అధికారం కావాలంటే మరో 5 ఏళ్ళు వేచి చూడాలి.. అప్పటి వరకు పార్టీ ఉంటుందా? ఎత్తేస్తుందా??? ఈ ప్రశ్నలు ఏవీ పవన్ కళ్యాణ్ కు కలలో కూడా బాధించవు.. తన ముందు ఉన్న



అసలు సిసలైన ప్రశ్న – " అసురలకి అధిపతి అయిన రావణాసురుడి నుండి తన బిడ్డలాంటి జనసైనికులని కాపాడడం ఎలా? అని. అనుమానం ఉంటే 2019 నుండి ఇప్పటివరకు నమోదు అయిన అత్యాచారాల గణాంకాలు చూస్తే అర్థం అవుతుంది.. ఇలాంటి అసురుల నుండి 5 ఏళ్ళు కాపాడాలి%ా% అది కూడా అధికారం లేకుండా, కేవలం ధైర్యాన్ని విష్ణుమూర్తి చేతిలో శంకు చక్రాలులా మార్చి కాపాడాలి%ా% సాధ్యమేనా?? చూద్దాం.. రాబోయే కాలమే సమాధానం చెప్తుంది.

**తోడుగా "మన"వాళ్ళు...**

ఇది ఇలా ఉండగా, రావణుడి దుష్ట పాలన ప్రారంభం అయింది... జనాలు అన్నీ చూసి అర్థం చేసుకుంటున్నారు%ా%.. ఒక పక్క తుగ్లక్ చర్యలు, దానికి అనుగుణంగా కోర్టు మొట్టికాయలు%ా%. అదే ఒక గొప్ప అవకాశం జనసేనకి. వచ్చిన రోజులు మనకోసమే అనుకొని, జనాలలో చైతన్యం నింపి, దీక్షలు, పోరాటాలు చేస్తూ విజయ దారులకి పయనం అవుతున్నారు. విజయం కనపడుతుంది కానీ సింహాసనమే కరువయింది జనసైనికులకి. కరోనా రానే వచ్చింది%ా% బ్రతుకు తన బరువైన పాదాలని ప్రజల మీద భారం వేసి సామాన్యుడి జీవితం కష్టంగా నడుస్తుంది. ఈసారి జనసైనికులకి మరింత బరువు, బాధ్యత రెండు పెరిగాయ్. కరోనా కష్టకాలంలో ఒక మినీ ప్రభుత్వాన్ని నడిపి రోగులకు తగిన రీతిలో సహాయం చేస్తూ ప్రజల నుండే మెప్పు పొంది " వీళ్లేనా ప్రభుత్వాన్ని పాలిస్తుంది?" అని ప్రజల నుండే మన్ననలు పొందారు. ఈ తుగ్లక్ చర్యలని అడ్డం పెట్టుకొని జనసైనికులు తమ మేధాశక్తిని ఉపయోగించి జనసేన పార్టీకి క్షేత్ర పాలకులుగా వాళ్ళ భుజాలపైన పార్టీని మోస్తూ, విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. మేధస్సు ఉంటే సరిపోతుందా??? హహహహా.. నచ్చిన అభిమాని తెరపైన కనపడగానే చేతి వేళ్ళని విజిల్స్ గా మార్చే కళ ఉంది గాని, ఆ చేతికి కత్తి పట్టి దానికి శత్రువు రక్త ప్రాణాలని తోడుగా తీసుకెళ్లే చేతకాని మంచి పసి మనసులు జనసైనికులు. ఇలాంటి పనులలో ఆ అసురలకి కత్తి, కోడి కత్తి లాంటివి వాడడం కొట్టిన పిండి.. ఈ అసురుల బుర్రలకి పదును లేకపోయినా, వాళ్ళు వాడే కత్తికి పదును ఎక్కువ. ఈ ప్రత్యేక కళని జనసైనికులు ఎదురుకునేది ఎలా ? ప్రశ్నిస్తే కంఠాలు తెగుతున్నాయ్, నిలదీస్తే ప్రాణాలు పోతున్నాయి.

**పుట్టిన శిశువుకి కంటికి రెప్పలా..**

జనసైనికుల వల్ల సమాజానికి మంచి రోజులు వచ్చాయి అనుకునే లోపే అరాచకం పరుగులు తీస్తుంది. ఎంతటి పవన్ కళ్యాణ్ అయినా, పార్టీ కన్నా తన పసి బిడ్డలే ముఖ్యం కదా! మరి వాళ్ళని కాపాడేదెలా? కాపాడగలడా? లేదా చేతులు ఎతేస్తాడా? చేతులెత్తేసాడు. అసుర అరాచకాలకు తలదించాడు. శిఖరం లాంటి పవన్ కళ్యాణ్ అఫెన్స్ లో ఉండాల్సిన వాడు డిఫెన్స్‌లో పడ్డాడు, ఒక పక్క కరోనా విలయతాండవం మరో పక్క జనసైనికుల ప్రాణాలు. రెండు దృష్టిలో పెట్టుకొని, బతకడానికి తావు లేక చచ్చాకైనా వాళ్ళ సొంత కుటుంబాలకి తోడుండే 5 లక్షల భీమా పథకానికి తెర లేపారు%ా% అసుర మూకల రాక్షస చర్యలకి ఏనుగు లాంటి పవన్ కళ్యాణ్ నేలపైన మోకరిల్లాడు, సహాయం అంటే ముందు ఉండే జనసైనికుల చేతులు చిన్నబోయాయి. సమస్యలపై ఘీంకరించే కంఠాలు ఇప్పుడు ఆర్తనాదాలకు అలవాటు అయిపోయాయి. ఇది ఆసలు సిసలైన రావణుడి పాలన, ఇది అసురులు. అనగా బులుగు కుక్కల చిల్లర చేష్టలు, ఇంత వినాశనానికి దారితీసాయి. ఈ పాలన ఇలా ఉండగా, జనసైనికులకి అదృష్టం అనే వరం ఎప్పటికప్పుడు అందుతున్నాయి.. ఇందాక చెప్పినట్టు, రావణుడు కాస్తా తుగ్లక్గా మారాడు. తీసుకుంటున్న ప్రతీ నిర్ణయం చూస్తుంటే ఆ తుగ్లకే ఈ జగ్లక్ గా పుట్టాడేమో అనిపిస్తుంది. ఉచితాలు అందిస్తున్నా సరే, తీస్కుంటున్న ప్రజలు చీత్కరిస్తున్నారు. ప్రజలలో అసహనం మొదలయింది. కరోనా కన్నా వేగంగా జనాలలో వ్యతిరేకత ఇంకా భయంకరంగా వ్యాపిస్తుంది. ఈ అసుర సైన్యంలో కూడా, బైటకి చెప్పలేకపోయినా, లోలోపల పళ్ళు కొరుక్కుంటున్నారు. ఈ విషయంలో కొద్దిగా బుద్దిని అయితే ప్రదర్శించారు. కష్ట కాలంలో ఆదుకున్న వాళ్ళని మనిషి అనేవాడు మరిచిపోతాడా చెప్పండి? అదే తనువుగా సమాజంలో చేప కింద నీరులా పారడం మొదలుపెట్టింది జనసేన. అందివచ్చిన ఏ అవకాశాన్ని వదలట్లేదు. ఒక పక్క రావణుడి తుగ్లక్ చర్యలు ఎండగడుతూ మరో పక్క unofficial real time Governance నడిపిస్తూ, ఎందరికో స్ఫూర్తిదాయకంగా మారారు. జనసైనికులకి అండగా ఉండవలసిన పవన్ కళ్యాణ్ సైతం, జనసేనానికే జనసైనికులు అండగా ఉంటున్నారా అనిపించేలా సాహసోపేతమైన చర్యలు కొనసాగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా రావణుడికి గడ్డు కాలం నడుస్తుందేమో! ఒక పక్క కరోనా మరో పక్క సొంతంగా తుగ్లక్ చర్యలతో తెచ్చిపెట్టుకున్న ఆర్థిక ఇబ్బందులు మోస్తూ ఉండగానే.. రావణుడికి అండగా ఉండాల్సిన చెల్లి సూర్పనక కూడా దూరం అయింది. మరి గొడ్డు కాలమే కదా రావణుడికి?! అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి లేదు, తోడుగా కరోనా అనే coupon code freeగా సంపాదించుకున్నారు. సున్నా సీట్లు వచ్చాయి అని ఆగిపోకుండా, కసితో పనిచేసి, వినశాలని తుడిచేస్తూ శబాష్ అనిపించుకుంటున్నారు.. 2019 ఎన్నికల తర్వాత జనసైనికుల కళ్ళు సముద్రంలా మారాయి, గుండెలు గడ్డకట్టుకున్నాయి.. ఆనాడు తెలియని పరిస్థితుల నుండి ఇప్పుడు సమా జానికి వాళ్ళ అవసరం ఎంతో తెలిసేలా చేసాయి.. ఒక పక్క అధికార పక్షం 2024 ఎన్నికలకి ఇపుడు నుండే వ్యూహాలు రచిస్తున్నారు. అధికార ప్రతిపక్షం అర్థం కాని స్థితిలో తలపెట్టుకొని ఉంది. కానీ జనసైనికులు మాత్రం 2024 ఎన్నికల లెక్కల గురించి పక్కన పెట్టి, ప్రజలకోసం సమాజంకోసం వాళ్ళు పడుతున్న శ్రమ నిజంగా నేటి యువతకి, రాజకీయ నాయకులకు స్ఫూర్తి దాయకం.

## ఎడిటోరియల్

Written By
@TeamV%_2021 (ట్విట్టర్)

**(మొదటి పేజీ తరువాయి)**

## కుటుంబ సభ్యులను కించపరచటం తగదు

వలసిన అవసరం ఉందని తెలిపారు. లేని పక్షంలో ఇది ఒక అంటు వ్యాధిలా అంతటా ప్రబలే ప్రమాదం ఉందని, రాజకీయ వ్యవస్థను ప్రజల దృష్టిలో పలుచన చేయవద్దని ఈ సందర్భంగా కోరారు.

## పెన్నా నది ముంపు గ్రామాలలో పర్యటించిన నలిశెట్టి శ్రీధర్

కారణంగా దెబ్బతిన్న పంట పొలాల కు, చేపల చెరువులకు తగిన నష్టపరిహారం చెల్లించా లని ఈ సందర్భంగా జనసేన పార్టీ డిమాండ్ చేస్తుం ది. వరదలు వచ్చిన ప్రతిసారి ముంపునకు గురి కావడం, కష్టనష్టాలు అనుభవించడం, ప్రజలకు పరి పాటిగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పెన్నానది పొర్లు కట్టలను పటిష్టం చేయడం ద్వారా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ ఈ సందర్భంగా డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

నగర కమిటీ సభ్యులు సోమనా థం, షేక్ మోబినా, లింగం శివ ప్రసాద్, శనివారపు శివ, కోరగంజి వెంకటరమణ, గన్ను శంకర్, తిరునగరి మురళీకృష్ణ, అమ్మ వారి ధార్మిక సేవ మండలి సభ్యులు, ముఖ్య నాయకులు, మైలవరపు కొండలరావు, స్టాలిన్, కార్యకర్తలు, డివిజన్లకు నాయకులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీకి ఓటేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**(మొదటి పేజీ తరువాయి)**

బెదిరించి ఓట్లు వేయించుకున్నారన్నారు. గెలిచిన వారు గుండెల మీద చేయి వేసుకుని తమను తాము అద్దంలో చూసుకుంటే తమ మనః సాక్షే వారిని ప్రశ్నిస్తుందన్నారు. ఏదేమైనా గెలిచిన 54 మంది వైసీపీ కార్పొరేటర్లకు శుభాభినందనలు తెలియజేసారు. ఎన్నికల్లో లక్షలు ఖర్చు పెట్టాం కదా, ఇప్పుడు కోట్లు కొల్లగడదాం అని ఎవరైనా అనుకుంటే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. తాము కౌన్సిల్ లో లేకపోయినా కార్పొరేషన్ పరిధిలో జరిగే ప్రతి పనిని గమనిస్తూ ఉంటామని, ఎక్కడ ఏ చిన్న అవినీతి జరిగినా, అక్రమాలు జరిగినా తీవ్రంగా ప్రతిఘటించి జరగకుండా చూస్తామన్నారు. జనసేన పార్టీ పై విశ్వాసంతో ఒక్క పైసా కూడా ఆశించకుండా నిస్వార్థంగా ఓటేసిన ప్రతి ఒక్క పౌరునికి ఈ సందర్భంగా కేతం రెడ్డి వినోద్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పావుజెన్నీ చంద్ర శేఖర్ రెడ్డి, శిరీష రెడ్డి, కాంతమ్మ, హేమంత్ రాయల్, జీవన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ విద్యా సంస్థలపై ఇచ్చిన జీఓ రద్దు చేయాలి

**అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి**

**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేయడంతో పాటు ఎయిడెడ్ విద్యా సంస్థల ఆస్తులు విలీనం పేరిట కాజే యాలని ఇచ్చిన జీఓను పూర్తిగా రద్దు చేయాలని ఆప్షన్‌ల పేరిట మభ్య పెడితే మరో పోరాటానికి సన్నద్ధమవుతామని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామి రెడ్డి హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ.



అనంతపురం జిల్లాలో ఉన్న ఎయిడెడ్ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసేం దుకు ఈ ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థులు తల్లి దండ్రులు, పలు విద్యార్థి సంఘాలు, జనసేన నాయకులు ఉద్యమిం చడంతో గత్యంతరం లేక వెనక్కి తగ్గిందన్నారు. ఆప్షన్ల పేరిట మోసం చేయకుండా ఇచ్చిన జీఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనసేన ఆధ్వర్యంలో మరో పోరాటానికి పిలుస్తామని జయరాం రెడ్డి హెచ్చరించారు.

# సక్రమమైన నోటిఫికేషన్ జారీ చేయాలి

- రూ.93 లక్షల ఆలయ అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సేకరిస్తున్న విరాళాలకి సక్రమమైన రసీదులు ఇవ్వడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి
- పాలకమండలి అభివృద్ధి వైపా లేక అవినీతి వేపో తేల్చుకోవాలి
- లేని వారసత్వాన్ని ఈఓ ఏ విధంగా సృష్టిస్తారు సమాధానం చెప్పాలి
- ముడుపులు ఇస్తే అక్రమం సక్రమం అయిపోతాయా..?




**విజయవాడ, (జనస్వరం) :** పాతశివాలయంలో అమ్మవారి ఆలయ ముఖ్య అర్చక పదవి భర్తీకి సక్రమమైన నోటిఫికేషన్ జారీ చేయాలని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ అన్నారు. జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయం పాత శివాలయంలో ఉన్న అమ్మవారి ఆలయా ముఖ్య అర్చక పదవి భర్తీకి సక్రమమైన నోటిఫికేషన్ జారీ చేయాలని, వారసత్వం లేనటువంటి వ్యక్తులను అక్రమ పద్ధతిలో ఆర్‌జెసి సురేష్ బాబుకు, దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కు రూ.పది లక్షల ముడుపులు అందజేసి ఈ ముఖ్య అర్చక పదవిని అక్రమ మార్గంలో ఆలయ ఈవో భర్తీ చేయాలని చూస్తున్నారన్నారు. నోటిఫికేషన్ జారీ చేసే అధికారం ఆలయ ఈవో హేమలత దేవికి లేకపోయినా గోడ మీద రెండు కాగితాలు అంటించి నోటిఫికేషన్ గా మాట్లాడుతున్నారని, నోటిఫికేషన్ జారీ చేసే అధికారం అసిస్టెంట్ కమిషనర్ కు డిప్యూటీ కమిషనర్ కు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కి ఉంటుంది కానీ ఈ ఆలయ ఈఓకు ఏమాత్రం ఉండదని, అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు జయంతు సత్యనారాయణ కి వివాహం కాలేదని అందువల్ల వారికి వారసులు ఎవరూ లేరని, కానీ ఈఓ లేని వారసత్వాన్ని సృష్టించే ప్రయత్నాలు చేస్తూన్నారని, అందుకోసం మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌కి, ఆర్‌జేసీ సురేషబాబుకు రూ.10 లక్షలు ముడుపులు చెల్లించి అక్రమ పద్ధతిలో నియామకం చేయాలని చూస్తున్నారని తెలిపారు. ముఖ్య అర్చక పదవి నియామకంలో ఆలయ ఈఓకి ఆంత ఉత్సాహం ఎందుకో సమాధానం చెప్పాలని, సక్రమమైన నోటిఫికేషన్ జారీ చేసి ప్రధాన అర్చక పదవి భర్తీ చేయకపోతే సీఎం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు. న్యాయం జరగని పక్షంలో కోర్టును కూడా ఆశ్రయిస్తామని, అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం 93 లక్షల రూపాయల నిధుల వినియోగంపై శ్వేత పత్రం ఆలయ ఈఓ విడుదల చేయాలని కోరారు. ఈ రూ.93 లక్షల నిధులతో కేవలం రంగులు వేయడానికి సరిపెట్టారేమోనన్న అనుమానం కలుగుతుందన్నారు, భక్తులు ఇచ్చే విరాళాలకు సక్రమంగా రసీదులు ఇవ్వడం లేదనే ఫిర్యాదులు కూడా అందుతున్నాయని, దీనిపై ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించాలని, పాలకమండలి చైర్మన్, పాలకమండలి గుంపులుగుంపులుగా మాపై ప్రెస్ మీట్ లు పెట్టడంపై ఉన్న శ్రద్ధ ఆలయ అభివృద్ధి పైన అదే విధంగా ముఖ్య అర్చక పదవి సక్రమమైన నోటిఫికేషన్ జారీ చేయించి భర్తీ చేయడం పైన దృష్టి సారించాలన్నారు. పాలకమండలి అభివృద్ధి వైపు అవినీతిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండున్నర సంవత్సరాలుగా దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కనకదుర్గమ్మ ఆలయంలో అందినకాడికి దోచుకున్నారని, ఇప్పుడు పాత శివాలయం లోని అమ్మవారి ఆలయం ముఖ్య అర్చక పదవికి ముడుపులు తీసుకోవడం చాలా దుర్మార్గమని, అవినీతికి కొత్త కొత్త మార్గాలు నిత్యం వెతుక్కుంటున్నారని, తన బినామీ ఈవో సురేష్ బాబు కి పదోన్నతి కల్పించి ఆర్‌జేసీ చేసి ఈ నాలుగు జిల్లాల్లో ముడుపులు వారి ద్వారా అందుకుంటున్నారని, ఇంత పెద్ద ఎత్తున అవినీతి చేస్తున్న దేవాదాయశాఖ మంత్రి పై అమ్మవారు, భక్తులు తగిన సమయంలో తప్పక శిక్షిస్తారని హెచ్చరించారు.

# పసుపులేటి హరిప్రసాద్ సమక్షంలో జనసేనలోకి వైసీపీ కార్యకర్తలు



**తిరుపతి (జనస్వరం) :** జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను బలంగా పార్టీ విధి విధానాల పట్ల ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారు. చంద్రగిరి నియోజక వర్గం, పాకాల మండలం దామలచెరువు పంచాయతీకి చెందిన దాదాపు 100 మంది వైయస్సార్సీపీ యువనాయకులు జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ సమక్షంలో చేరారు. చంద్రగిరి చిత్తూరు జిల్లా కార్యదర్శి యం. నాసీర్, సహాయ కార్యదర్శి బీగాల అరుణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయల వైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించే తత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు.

నేటి వ్యవస్థ మార్పు కోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బల మైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్య క్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు.

నియోజక వర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందు గా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చరణ్ రాయల్, నాగూరు బాషా, రహంతుళ్ళ, మస్తాన్, నౌమూన్, హరి పాల్గొన్నారు.

# సత్తివాడ గ్రామంలో బెంచులు ఏర్పాటు, గ్రామాన్ని శానిటైజేషన్ చేసిన జనసైనికులు



**విజయనగరం, (జనస్వరం) :** బొబ్బిలి నియోజకవర్గం సత్తివాడ గ్రామంలో జనసైనికులు గ్రామ బస్ స్టాప్‌లో సిట్టింగ్ బెంచెస్ ఏర్పాటు చేసారు. పార్టీ సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీజనల్ జ్వరాలు నివారించేందుకు ముందస్తు చర్యగా డ్రైనేజీలో బ్లీచింగ్ వేసి గ్రామాన్ని శానిటైజేషన్ చేశారు. గ్రామంలో ఆరోగ్య జాగ్రత్తల చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ జనసైనికులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు సత్యన్నారాయణ, గోపాల్, వాసు, సుమన్, అజయ్, లోకేష్, పరశరామ్, రాజు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డిని సన్మానించిన విద్యార్థులు



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లాలో ఎస్ఎస్‌బీఎన్ ఎయిడెడ్ కాలేజీ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు నిరసన నేపథ్యంలో పోలీసువారు, యజమాన్యం కలిసి విద్యార్థులపై జరిపిన దాడి విషయం తెలిసిన తక్షణమే స్పందించి, ఎస్ఎస్‌బీఎన్ కాలేజీ విద్యార్థులందరికీ అండగా నిలిచి రాజకీయాలకు అథితంగా సమస్య పరిష్కారమే ధ్యేయంగా, విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టకుండా ప్రైవేటీకరణ నిలిపివేసి ఎయిడెడ్ కాలేజీని కొనసాగిస్తామని మేనేజ్మెంట్ తీర్మానం చేసేవరకూ తోడునీడగా ఉండి ఉద్యమాన్ని సరైన మార్గంలో నడిపించి మార్గానిర్దేశం చూపిన జనసేన నాయకులు అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి, చరణ్, ఎంవీ. శ్రీనివాస్, కె.విశ్వనాథ్, పవనిజం రాజు, సంపత్, అశోక్, జనసేన నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే విధంగా విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తోడుండాలని ఆకాంక్షిస్తూ అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డిని కలిసి ఘనంగా సత్కరించి, విద్యార్థులకు అండదండగా నిలిచినందుకు జనసేన పార్టీకి, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సూళ్లూరుపేటలో “జనంలోకి జనసేన”



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** నియోజక వర్గం జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో దొరవారి సత్రం మండలం అయ్యపాలెం, అక్రపాక, గ్రామలో నెల్లూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బురకాల లీలామోహన్, సూళ్లూరుపేట నియోజకవర్గం వీరమహిళా నాయకురాలు బురకాల గీతాంజలి పర్యటించారు. అలాగే అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటి ఇంటికి వెళ్లి తెలుసుకున్నారు. వారు అయ్యపాలెంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, డయాలసిస్, క్యాన్సర్ వృద్ధులకు పింఛన్లు, వాటర్, ఇళ్ల సమస్యలు చెప్పారు. ఈ సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే విధంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, ప్రశాంత్, యోగేష్, సన్నీ, ముని రాజా జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## వయోలిన్ విద్వాంసులు అన్నవరపు రామస్వామిని సత్కరించిన జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** ప్రముఖ వయోలిన్ విద్వాంసులు అన్నవరపు రామస్వామికి భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డి అనిత రమణ, జిడగం. శ్రీనివాస్ మహాలక్ష్మి, చందు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# “మహిళలు, రాజకీయ అభివృద్ధి” పేరుతో శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం

**తెలంగాణ (జనస్వరం) :** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర క్యాడర్ డెవలప్మెంట్‌లో భాగంగా రాష్ట్ర వీర మహిళలకు “మహిళలు, రాజకీయ అభివృద్ధి” అనే పేరుతో శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం విశిష్టత, అందులోని వివిధ ఆర్టికల్స్, రిజర్వేషన్స్ ఇలా తదితర అంశాలపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్‌చే శిక్షణ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర నాయకుల మార్గదర్శకాలకు అనుగుణంగా రుక్మిణి కోట, జయ కళ్యాణి ఆకుల పర్యవేక్షణలో హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో నవంబరు 14వ తేదిన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వీర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు రత్న పిల్లా, ఎమ్.నీహారిక, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాగ్య లక్ష్మి, జాయింట్ సెక్రెటరీలు సునీత ప్రసాద్, ఎస్ లక్ష్మి, కార్యనిర్వాహక సభ్యులు పి పద్మజ, వెంకట లక్ష్మి ఎ, ఎన్ అరుణ కుమారి, శ్రావణి ఎ, ఎస్ రమ్య, కె సంతోషి, ప్రభావతి వసంతాల, విభాగం సభ్యులు జ్యోతి, సుభాషిణి, కొట్టే కావ్య, నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజులమ్మకు ఆర్థిక సహాయం అందించిన జనసేన వీర మహిళ గౌరీ నాగలక్ష్మి



**పిఠాపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషు కుమారి ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో రాజులమ్మకు ఆరోగ్య పరిస్థితి కాలుతో ఇబ్బంది పడుతుందని తెలుసుకుని తోచిన సాయం చేయాలని పిఠాపురం రూరల్ మండలానికి సంబంధించిన కోలంక జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి వీర మహిళ కేతినిడి గౌరీ నాగలక్ష్మి శనివారం సాయంత్రం రాజులమ్మకు 50 కేజీల బియ్యం మెడిసిన్ కొరకు 1500 ధన సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చిత్రాడ ఎంపిటిసి -1 దూలపల్లి రత్నం, దేశిరెడ్డి సతీష్, డి. సన్నీ, కేతినిడి శ్రావణ్, గట్టి సాయి, కంతకురెడ్డి లక్ష్మి, గట్టి అమ్మాజీ, గట్టి సత్యనారాయణ, కేశరపు యమునా, చంద్రావతి, మేరీ, కేతినిడి అమ్మాజీ, శ్రీపత్తి రాణి, దూలపల్లి అప్పారావు, నురుకుర్తి ప్రసాద్, పలివెల మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్‌డీటీ రెగ్యులర్ వారిని నియమించాలి

### వినతిపత్రం అందజేసిన ధర్మవరం జనసైనికులు



**ధర్మవరం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణంలో ఉన్న ప్రైవేటు రైస్ మిల్ లను తనిఖీ చేయకుండా సర్కార్ వారి బియ్యంను అధిక ధరలకు విక్రయిస్తున్న చూసీ చూడనట్లుగా వ్యవపరిస్తున్న ఇంఛార్జ్ సీఎస్‌డీటీని విధుల నుంచి తొలగించాలని జనసైనికులు డిమాండ్ చేశారు. అలాగే ధర్మవరం పట్టణంలోని థియేటర్లు ప్రజలకు వినోదాన్ని పంచే చిత్రాలు అధిక ధరలకు టిక్కెట్లు తినుబండారాలు అమ్ముతున్న, పార్కింగ్ రుసుము అధిక ధరలు వసూలు చేస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కావున ఇంఛార్జ్ సీఎస్‌డీటీ విధులు నుంచి తొలగించి రెగ్యులర్ సీఎస్‌డీటీని నియమించాలని ఆర్డీఓ కార్యాలయం పరిపాలనాధికారి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బీ సాకే హరికుమార్, ఆర్ఎస్ఎఫ్ పిక్కిలి మహేష్ , జనసైనికులు పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

### కొత్తపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్



**కొత్తపేట, (జనస్వరం) :** తూర్పు గోదావరి జిల్లాలో కొత్తపేట నియోజకవర్గంలో తుఫాన్ కారణంగా గత 15రోజులు నుండి వర్షాలు వలన పూర్తిగా పంట పొలాలు నీట మునిగిపోయింది. దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించటానికి పలివెల శెరేపాలెం గ్రామంలో పర్యటించారు. అక్కడ రైతులతో మాట్లాడి జరిగిన పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులు ఎవరు పంట నష్టం గురించి కనీసం అడిగిన పాపానపోలేదని రైతులు వాపోతున్నారన్నారు. వెంటనే జరిగిన పంట నష్టానికి ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.30వేలు పరిహారం ఇవ్వాలని, రైతులును ఆదుకోవాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో భువనగిరి పల్లి

- యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలి
- జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ



**రాజంపేట, (జనస్వరం) :** ఊటుకూరు చెరువు నిండిన ప్రతిసారి ఎన్నో ఏండ్లుగా భువనగిరి పల్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య, హై లెవెల్ బ్రిడ్జి.. గాలివారిపల్లి అలుగు, సున్నపు రాళ్ల పల్లి అలుగు, భువనగిరిపల్లి అలుగు మూడు కలుసుకొని భువనగిరిపల్లి ప్రవేశ మార్గం గుండా చక్రాలమడుగులో కలుస్తాయి. భువనగిరిపల్లికి వెళ్లే దారిలో వంక మీద బ్రిడ్జి లేని కారణంగా సుమారు 1300 పైబడి జనాభా కలిగి ప్రతీరోజు రాజంపేటకు వెళ్లి కూరగాయల వ్యాపారాలు, కూలీపని చేసేవారు నిత్యావసర వస్తువులకు వెళ్లాలంటే ఆ నీటి ప్రవాహాన్ని దాటి వెళ్ళాలి. గర్భిణీ స్త్రీలు, స్కూల్ కి వెళ్లే పిల్లలు, ముసలివారు ఆ ప్రవాహాన్ని దాటి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా హామీలు ఇచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొంటారు తప్పా! గెలిచాక గ్రామ సమస్యల పట్ల శ్రద్ధ చూపరని హరికృష్ణ అన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క ప్రజా ప్రతినిధి గానీ సర్పంచ్, ఎంపీటీసీ ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎవ్వరు కూడా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. కేవలం ఒక చిన్న తాడు కట్టి పంచాయితీ అధికారులు చేతులు దులుపుకున్నారని వాపోయారు. దారి లేక రాజంపేటకు ప్రతిరోజూ జీవనాధారం కోసం వచ్చే గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసి, వర్షాలు తగ్గిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజల తరపున జనసేన పార్టీ నాయకులు కోలాటం హరికృష్ణ ప్రభుత్వాన్ని, స్థానిక నాయకులను డిమాండ్ చేశారు.

## అర్ధ రోజు కురిసిన వర్షానికే తిరుపతి పరిస్థితి అధోగతి?

### తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి, (జనస్వరం) :** తుఫాను ఉందని ముందుగా తెలిసినప్పటికీ లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయకుండా, 50 డివిజన్లో ఉన్న కార్పొరేటర్లు ఎక్కడా కనిపించకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటే అన్ని ఇనామినేషన్లు చేసుకున్నందువలన ప్రజలకు పనిచేయాల్సిన అవసరం లేదు అని భావిస్తున్నారా? తిరుపతి స్మార్ట్ సిటీ నిధులు ఉన్నాయా లేక మీ వ్యక్తిగత అవసరాలకు వాడేసారా? అని తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ రాయల్ కిరణ్ ప్రశ్నించారు. తిరుపతి చుట్టు పక్కల లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఇళ్లలోకి నీళ్లు వచ్చి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు ఈ వర్షాలకు సంబంధించి ప్రజలకు ఏవిధంగా అండగా ఉంటారో తెలియజేయకుండా కనీసం ముందస్తు జాగ్రత్తలను చేపట్టకుండా ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వెంటనే తుఫాన్ కు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు కావలసిన నిత్యావసర, వసతులను కల్పించి, ఈ కష్టకాలంలో ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలని ఈ ప్రభుత్వానికి జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చోరవ చూపండి



**విశాఖపట్నం, (జనస్వరం) :** విశాఖపట్నం 33 వార్డ్ కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మీ శుక్రవారం గ్రేట్ విశాఖ మున్సిపల్ కమిషనర్ డా జి.ద లక్ష్మీషా ఐఏఎస్‌ని తన భర్త గోపీకృష్ణ(జి కె)తో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే వార్డ్ లో వున్న సమస్యలు అనగా చాలా మందికీ సంక్షేమ పథకాలు ముఖ్యంగా పెన్షన్లు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాగే వార్డ్ లో సంఘాలకీ, డ్వాక్రా మహిళల మీటింగ్, వార్డ్ ఫంక్షన్స్ అవసర నిమిత్తం కమ్యూనిటీ హాల్ కోసం చర్చించారని తెలిపారు.

## అద్భుతమైన జలాశయాలు, బీచ్ లు చూడాలంటే మా నియోజకవర్గానికి రండి !

### ఆలూరు నియోజకవర్గ జనసేన నాయకులు



**ఆలూరు, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి, సెలబ్రిటీలకు విజ్ఞప్తి, మీరు బ్యాంకాక్, గోవా, అండమాన్, మాల్దీవులకు వెళ్లాల్సిన అవసరం లేదు. వర్షాకాలంలో మా కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గానికి వస్తే చాలు అద్భుతమైన జలాశయాలు,బీచ్లు రహదారుల పైన కనిపిస్తాయి. రహదారులు వేయరు కానీ పన్నులు మాత్రం సకాలంలో కట్టాలి. అభివృద్ధి అంటే ఇదేనేమో..? ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి రహదారి కూడలిలో (అంబేద్కర్ సర్కిల్) తెర్నేకల్ వెంకప్ప ఆధ్వర్యంలో ఆస్పరి మండలం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు అరవింద్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, పార్టీల నాయకులు హేమంత్, బాల ముని, వీరేష్, బడే సాబ్, చిన్న, గోవర్ధన్, జయరాజ్, చిరంజీవి, వంశీ, సునీల్, ఎమ్ ఎల్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాల్లో నిత్యావసర సరుకులు పంపిణీ



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గంలోని వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో, రెండవ రోజు పర్యటనలో భాగంగా, మర్రిపాడు మండలం, శెట్టి సముద్రం గ్రామం, హరిజన వాడలో భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇళ్లను శ్రీధర్ పరిశీలించారు. అలాగే పేదలకు నిత్యావసర సరుకులు ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# కాఫీ వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### జనసేన నాయకులు సాయిబాబా, దూరియా

**అరకు, (జనస్వరం) :** అనంతగిరి అరకు ఘాట్ రోడ్డులో కాఫీ విక్రయిస్తున్న చిరు వ్యాపారులకు, ప్రస్తుతం టూరిస్టుల పర్యటనలు అంతంత మాత్రంగా ఉండటంతో ప్రస్తుతం వ్యాపారాలు జరగడం లేదు. దీంతో కాఫీ వ్యాపారం చేసే చిరువ్యాపారులు పూటగడవ లేక పస్తులతో గడుపుతున్నారు. ఇది గమనించిన జనసేన పార్టీ నాయకులు కాఫీ వ్యాపారం చేసే చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి గురువారం వారితో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కాఫీ వ్యాపారం చేసే చిరు వ్యాపారులకు ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

ముఖ్యంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన అనంతరం అందాల అరకు లోయ పర్యాటక



కేంద్రం రోడ్ల మర మ్మతు చేపట్టకపోవడం, పర్యాటక కేంద్రం పరిధిలలో మెరుగైన రోడ్లు సదుపాయం లేకపో వడం కారణంగానే టూరిస్టుల పర్యటనలు అంతంతమాత్రంగా ఉండటంతో టూరిస్టుల పర్యటకులకు ఆధారం చేసుకొనే, గిరిజన కాఫీ వ్యాపారం చేసే చిరు వ్యాపారులు పస్తులతో ఉండడం ఇదే నిదర్శనమని దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి అందాల అరకులోయ పర్యాటక కేంద్రాన్ని మెరుగైన సదుపాయం కల్పించగలరని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి జనసేనపార్టీ సూచిస్తుంది. ఈ కార్యక్రమానికి జనసైనికులు, గిరిజన కాఫీ వ్యాపారం చేసే చిరువ్యాపారులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య డంపింగ్ యార్డును తొలగించాలి?

### జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు



**పాలకొండ, (జనస్వరం) :** పాలకొండ నగర పంచాయతీ పరిధిలో ఉన్న గోడగల వీధికి అనుకొని ఉన్న డంపింగ్ యార్డ్‌ను 3 సంవత్సరాలుగా తొలిగించాలని స్థానికులు ధర్నాలు దీక్షలు చేసి మున్సిపాలిటీ అధికారులకు ఎన్నోమార్లు తమ గోడును విన్నవించుకున్నారు. కానీ ఫలితం లేకపోయింది. అధికార పార్టీ నేతలు తమ ప్రభుత్వ హయాంలో చేస్తామని చెప్పారు. కానీ ఫలితం శూన్యం ఎవరికి చెప్పుకున్న ఏ ఒక్కరు కూడా ఇంత వరకు స్పందించడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి జనసేన పార్టీ ఒక్కటే మార్గం చూపిస్తారని స్థానికులు పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబుని కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన జనసేన నాయుకులు డంపింగ్ యార్డ్ ని సందర్శించారు. అక్కడ ప్రజల ఎదుర్కొంటున్న, ఇబ్బందులును డంపింగ్ యార్డు నుండి వస్తున్న దుర్వాసన మరియు దోమలు ఈగలు వల్ల రోగల బారిన పడుతున్న విషయాలను తెలుసుకోవటం జరిగింది. ఈ డంపింగ్ యార్డ్ తక్షణమే ప్రభుత్వం వేరే చోటుకు మార్చాలని పరిసర ప్రాంత ప్రజలు వ్యాధులకు లేకపోతే తరువాత వచ్చే సమస్యలకు పూర్తి బాధ్యత ప్రభుత్యం చూసుకోవాలని తెలియజేశారు. జనసేన పార్టీ ఎప్పుడు ప్రజలకు భరోసాగా ఉంటుందని ఈ సమస్యకు పరిష్కారం మార్గం చూపించకపోతే నిరాహారదీక్షకు కూడా సిద్ధంగా ఉన్నామని, స్థానిక ప్రజలకు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, జనసైనికులు జానీ, సంతు, యోగేష్, వెంకటరమణ, మోహన్, సతీష్, రాజా మణి స్థానిక యువత పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం నష్టం పరిహారం చెల్లించాలి

### రామచంద్రపురం జనసేనపార్టీ ఇంఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్

**రామచంద్రపురం, (జనస్వరం) :** రామచంద్రపురం నియోజకవర్గం గంగవరం మండలం సుందరపల్లి, ఊడిమూడి, తామరపల్లి గ్రామాలలో అకాల వర్షాల కారణంగా పూర్తిగా వరి పంటలు దెబ్బతిన్నాయి. రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ వెళ్లి పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం రైతుల సమస్యలను, రైతుల యొక్క ఆవేదను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ ప్రభుత్వం స్పందించి తక్షణమే నష్టపోయిన రైతులుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో సుందరపల్లి, ఊడిమూడి, తామరపల్లి



గ్రామాల జనసేన పార్టీ ఎంపీటీసీ తాడాల జానకి రామ్, జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీను, కోటిపల్లి వీరప్రసాద్, అక్కిరెడ్డి శ్రీను, రాంబాబు, రాజ్ కుమార్, సుందరపల్లి, ఊడిమూడి, తామరపల్లి గ్రామాల జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాలను నిర్మించాలి

### రాయవరం మండలం జనసేన నాయకులు



**రాయవరం, (జనస్వరం) :** రాయవరం మండలం, చెల్లూరు గ్రామంలో సర్వరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చెల్లూరు జనసేనపార్టీ నాయకులు పరిశీలించగా పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించడం జరిగింది. పాఠశాల స్లాపు నుండి గదులలోకి వర్షం నీరు రావడంతో విద్యార్థిని, విద్యార్థులు అసంతృప్తి చెందుతున్నారని తెలిపారు. పాఠశాల గదులలో నీరు నిలిచిపోవడం వలన దోమలు, అనేకరకాల పురుగులు, చేరి విద్యార్థిని, విద్యార్థులు అనారోగ్యంతో గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అసంపూర్తిగా ఉన్న స్కూల్ బిల్డింగ్ ను వెంటనే నిర్మించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్

ఎమ్మిగనూరు, (జనస్వరం) : భారీ వర్షాలు కురవడంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో నెలలు కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షానికి తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారని, తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆందోళనలో ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలిచి భరోసాని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో నష్టపోయిన రైతుల పక్షాన నిలబడి పోరాడడానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు.



జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl